# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 216 బుధవారం 15- 04 - 2026 పేజిలు : 4 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana








## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్
Ph.No: 98497 07349




## ఛత్తీస్‌గఢ్‌లో భారీ పేలుడు..

# 10 మంది మృతి

**ఇంటర్నెట్ డెస్క్:** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.






## దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుల్లో

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒకరు










క్రైం కౌంటర్, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో: భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒకరని క్రైం కౌంటర్ పబ్లిషర్ అండ్ ఎడిటర్ చీఫ్ కె.వి.ప్రసాద్ తెలిపారు. సత్తెనపల్లి పట్టణంలోని రాష్ట్ర క్రైం కౌంటర్ పత్రికా ప్రధాన కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా కెవి.ప్రసాద్ మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు.

అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడిగా గుర్తింపు పొందారని అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ఆయన జీవితాంతం కృషి చేశారన్నారు. విద్యనే సమాజ మార్పుకు ప్రధాన ఆయుధమని నమ్మి, "శిక్షణ పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే సందేశాన్ని అందించారని కొనియాడారు.

ప్రస్తుతం దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలు ప్రత్యేక సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తూ ఆయన భావజాలాన్ని యువతకు చేరవేస్తున్నాయని గుర్తు చేశారు.

సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను సమాజంలో స్థిరపరిచేందుకు అంబేద్కర్ ఆలోచనలు ఎంతో ప్రాసంగికంగా ఉన్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఎడిటర్ కెవి. ప్రసాద్ అభిప్రాయపడ్డారు. క్రైం కౌంటర్ పత్రికా కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో క్రైం కౌంటర్ కుటుంబ సభ్యులు, అంబేద్కర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి




క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత భీంరావు రామ్ జి అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత గడ్డపై పుట్టడం భారతదేశ ప్రజల అదృష్టంగా భావించవచ్చని ఎందుకంటే ఆయన మామూలు వ్యక్తి కాదు మహోన్నత భావాల శక్తి అని శాంసన్ పేర్కొన్నారు భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన సేవలు అమోఘం అన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారు ఏప్రిల్ 14, 1891 లో పుట్టిన డాక్టర్ అంబేద్కర్ దేశ మొదటి ప్రధాని నెహ్రూ క్యాబినెట్లో న్యాయశాఖ మంత్రిగా చేశారన్నారు ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్గా, లాయర్ గా రాజ్యాంగ నిర్మాతగా ఇలా ఎన్నో సేవలు ఆయన అందించారని పేర్కొన్నారు స్వాతంత్ర పోరాటంలో అపర మేధావిగా తనదైన మార్కు అంబేద్కర్ చూపించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివుడు,మేల్ స్టాఫ్ నర్స్ వీరయ్య, ఎల్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల గుండెచప్పుడు అంబేద్కర్ గంగారావు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి అణగారిన వర్గాల ఆరాధ్యదైవం, పేదల గుండెచప్పుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీల అధ్యక్షులు గుంజా గంగారావు మంగళవారం అన్నారు . ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేసి బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఏసు పదం, నితీష్, మణికంఠ, వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు నివాళి అర్పించిన సరిపూడి సాంబశివరావు

క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తాడికొండ నియోజకవర్గ తుళ్లూరు మండల బిజెపి ఉపాధ్యక్షులు సరిపూడి సాంబశివరావు మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత బడుగు వర్గాలకు ఆరాధ్య దైవం అంబేద్కర్ గొప్ప నాయకుడిని సాంబశివరావు అన్నారు. సమాన హక్కులు కోసం పోరాడిన యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారు అంబేద్కర్ అని సరిపూడి చెప్పారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## చంద్రన్న సభను విజయవంతం చేయండి నందిగాం

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : నేడు ఉదయం 10 గం.లక అమరావతి మండల కేంద్రంలో పెద్దకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలోముఖ్యమంత్రి చంద్రన్న చేతుల మీదగా అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని అచ్చంపేట మండలంలోని కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ హాజరు అవ్వాలని నందిగం అన్నారు. మండల నాయకులు ప్రతి గ్రామం లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ,సొసైటీ చైర్మన్, ,రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి,మండల స్థాయిలో హోదాల్లో ఉన్న నాయకులు ,మండల అనుబంధ విభాగ కమిటీలు, డిసీ ప్రెసిడెంట్లు ,మండల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు కార్యకర్తలు ,అభిమానులు, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఆశీర్వాదం కోరారు.

## ఐ హెచ్ఆర్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా పి బి వి. సత్యనారాయణ



క్రైమ్ కౌంటర్ న్యూస్: కర్నూలు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ లీగల్ సర్వీస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గాపశ్చిమగోదావరి జిల్లా ఏలూరుపాడు జువ్వలపాలెం కు చెందిన పి బి వి సత్యనారాయణ గారు ఎంపికైనట్లు ఐ హెచ్ఆర్ఎఫ్ సంస్థ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు మంగళవారం న్యూఢిల్లీలోని ఐ హెచ్ఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ . కంబగిరి స్వామి గారు మంగళవారం కర్నూలు కార్యాలయం లో ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నిస్సహాయులకు న్యాయ సహాయం అందించడంలో లీగల్ సర్వీస్ కమిటీ సంస్థ తరపున పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తుందని అన్నారు అదేవిధంగా ఏలూరు జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు పౌరులకు సహాయులకు అన్యాయాలకు అక్రమాలకు గురి అయిన వారందరికీ న్యాయం చేయడంలో తమ వంతు కృషి చేశారని ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలకు న్యాయ సహాయం అందించడంలో నూతనంగా ఎంపికైన రాష్ట్ర లీగల్ సర్వీస్ వైస్ చైర్మన్ పి బి వి సత్యనారాయణ గారు ముఖ్యపాత్ర పోషిస్తారని సంస్థ నియమ నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తారని తెలిపారు

## తెలుగింటి అన్న పేదవాడి అన్నం గిన్నె ఎన్టీఆర్ భాను



క్రైం కౌంటర్ కోటేశ్వరావు పల్నాడు జిల్లా : తలలు మారినా తరాలు మారినా, తెలుగు వాడి ఆత్మగౌరవ చైతన్యానికి ప్రతీక అన్న ఎన్టీఆర్. కాలం మారినా.. కూడు, గూడు, గుడ్డ అనే మనిషి సహజ అవసరాలను దశాబ్దాలుగా నిరంతర సంక్షేమం ద్వారా ఇంటింటికీ చేర్చాలన్న పార్టీ సిద్ధాంత కర్త అన్న ఎన్టీఆర్, కార్యాచరణలో నిత్య సాధకుడు అధినేత చంద్రబాబు నాయుడు. కృత్రిమ మేధతో ప్రపంచం పరిగెడుతున్నా, పేదవాడి జీవన ప్రమాణాలను సంస్కరించటంలో, వారికి విద్య, వృత్తి నైపుణ్యం, ఉ పాధి కల్పనలో ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటిస్తున్న చంద్రబాబు నాయుడి దార్శనికత దేశ రాజకీయ యౌవనికపై చెరిగిపోని శాసనం. మరోవైపు పొట్ట చేత పట్టుకొని పట్టణాలలో జీవన పోరాటం చేస్తున్న అన్ని వర్గాల సామాన్యులకు, పేదలకూ పట్టెడన్నం పెట్టె బృహత్కర కార్యక్రమం 'అన్న కాంటీన్'. మన రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమన్వయంతో నేడు మరో అన్న కాంటీన్ ప్రారంభ కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రాజధాని ప్రాంత ప్రవాస తెలుగు వారందరి తరపునా సాదర స్వాగతం పలుకుతూ.. మీ నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ.. జై తెలుగుదేశం.

## నరసరావుపేట పట్టణంలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు.

క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జీ.యం.కే)– భారత రత్న భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలో మంగళవారం పలు ప్రజాసంఘాల నాయకులు,సామాజిక సేవాసంఘాల ప్రతినిధులు,పట్టణ న్యాయవాదులు,పలు రాజకీయపార్టీల ప్రతినిధులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక గడియారం స్తంభం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మానవసేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది వంకాయలపాటి రవి, బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్,బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూ దాల బాబురావు, సాధన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పిడతల రామాదేవి,రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పూనూరి కృష్ణకుమారి,ఓవైసీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు షేక్ కరీముల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి హెచ్ఆర్ ఆర్డి సభ్యులు వల్లపు నాగేశ్వరావు,సలాం, పలువురు అంబేద్కర్ అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వంకాయలపాటి రవి మాట్లాడుతూ హిందువులకు భగవద్గీత,ముస్లింలకు ఖురాన్,క్రిస్టియన్లకు బైబిల్ పవిత్ర గ్రంథాలు ఐతే మన భారతదేశానికి రాజ్యాంగం అలాంటి పవిత్ర గ్రంథం అని కులమత రాజకీయాలకు సంబంధం లేకుండా అందరికీ రాజ్యాంగ ఫలాలు అందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని అన్నారు. గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దళిత కుటుంబంలో పుట్టి అంటరానితనాన్ని, అవమానాలను చవిచూసి అంట అంటరానితనాన్ని రూపుమాపటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని ఆయనను గౌరవించుకోవటం మన కర్తవ్యం అన్నారు.గోదా జాన్ పాల్



మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని అసమానత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించటానికి,దళితుల ఆత్మగౌరవంతో జీవించడం కొరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని ఆయన చేసిన కృషి వలన నేటి సమాజంలో దళితులు, బడుగు బలహీన వర్గాలవారు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నారని అన్నారు.బూదాల బాబురావు మాట్లాడుతూ మహానీయుడు అంబేద్కర్ చేసిన త్యాగ ఫలితం వలన నేడు దళితులు సమాజంలో రాజకీయంగా, సామాజికంగా తగిన గౌరవంతో జీవిస్తున్నారని ఆయన చేసిన త్యాగం ప్రతి ఒక్క వెనుకబడిన దళిత బహుజనులు గుర్తుంచుకొని అంబేద్కర్ ను స్మరించుకోవాలన్నారు. షేక్ కరిముల్లా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహిళలకు చేసిన రిజర్వేషన్లు గురించి మాట్లాడారు.పూనూరు కృష్ణకుమారీ మాట్లాడుతూ మహిళలలకు కూడా ఆస్తిలో హక్కు కల్పించడం వంటి విషయాల గురించి తెలిపారు.కార్యక్రమం లో అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం కరణం వెంకటేష్ బాబు



చీరాల, ఏప్రిల్ 14 (క్రైమ్ కౌంటర్): భారత దేశ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చీరాల ముక్కోణం పార్క్ (అంబేద్కర్ సర్కిల్) వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చీరాల నియోజ కవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** **అమరావతిలో అంబేద్కర్ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో** జరిగిన రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఏర్పాటు చేసి అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమన్న ఎమ్మెల్యే. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి సమాన హక్కుల కల్పన కోసం రాజ్యాంగాన్ని రూపొందించారన్న ఎమ్మెల్యే. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు, అంబేద్కర్ అభిమానులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు అమరావతి మండల యువ నాయకులు జి కిరణ్, నరేష్ స్టాలిన్, ఎడ్లూరి దానియేలు, లూథర్, మేడికొండూరు ఉషారాణి, రత్నకుమారి, జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, మండల అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ ఎంపీపీ పెనుముత్తు రామకృష్ణ, ఇంకా హోదాల్లో ఉన్న దళిత నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఉనికి చాటుకోవడానికే శంకర్రావు విమర్శలు ఏటుకూరి బ్రహ్మయ్య





**ప్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** రాష్ట్రంలో మొట్టమొదటిగా ఎవరు చేయలేని ఆలోచన చేసి పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అనునిత్యం ప్రజలతోనే ఉంటూ ప్రజల వద్దకే ప్రవీణ్ అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిస్తుంటే , ఏ గ్రామంలో ఉన్న సమస్యలను ఆ గ్రామంలోని వెంటనే పరిష్కారం చేపడుతుంటే మాజీ పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శంకర్రావు విమర్శ చేయటం నవ్వు వస్తుందని పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షులు ఎటుకూరి బ్రహ్మయ్య అన్నారు . పెదకూరపాడు మండలంలో అభివృద్ధి కార్యక్రమం ఏదైనా జరిగిందంటే అది తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని నియోజకవర్గ సీనియర్ నాయకులు అర్తిమల్ల రమేష్ అన్నారు. నంబూరు శంకర్రావు నియోజకవర్గం లో చేసింది అభివృద్ధి కాదని అరాచకం అని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు అన్నారు . ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే ఇలాంటి విమర్శలు చేయటం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గారు గొప్ప మేధావి బ్రహ్మయ్య





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని వర్ణించారు పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య. ఒక దేశ రాజ్యాంగాన్ని రాయటం అంటే సామాన్యమైన విషయం కాదని దానికి దైవ మేధస్సు కావాలని అంబేద్కర్ ని బ్రహ్మయ్య కొనియాడారు. ఆయన ఆశయాలను భారతీయుడిగా పుట్టిన ప్రతి ఒక్కళ్ళు కొనసాగించాలని బ్రహ్మయ్య అన్నారు. 135 జయంతి సందర్భంగా పెదకూరపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర పుట్టినరోజు వేడుక బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, డిస్టిబూటర్ కమిటీ అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు పాటిబండ్ల బాలయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెనసాగర్ ,పార్టీ సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, కోరంపల్లి నరేంద్ర, పెనుముచ్చు రమేష్, కోటపాటి నాగమల్లేశ్వరరావు, గుడిపూడి బాబురావు, కంచర్ల సుధాకర్, నందిగాం రమేష్, కంచర్ల కోటేశ్వరరావు, ఇంటూరి వందనం ,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం ధరణికోటలో పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రారంభించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .సూర్య ఘర్ పథకం ద్వారా సబ్సిడీతో ఏర్పాటు చేసి సోలార్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే. విద్యుత్ ను ఆదా చేయాలనే ఉద్దేశంతో కేంద్రం సబ్సిడీతో సోలార్ ను ఏర్పాటు చేస్తుందన్న ఎమ్మెల్యే.అధికారులు ప్రజలకు సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించి ప్రతి ఇంటి పై సోలార్ ఏర్పాటు చేసుకునేలా కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, మండల అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణు, నియోజకవర్గ తెదేపా ఎస్సీ నాయకులు ఎడ్లూరి దానియేలు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

## ఎస్.ఎం.సి.ఛైర్మన్ దగ్గుబాటి రాంబాబు





**చీరాల 14 ఏప్రిల్ (క్రైమ్ కౌంటర్):** భారత రాజ్యాంగ నిర్మాత, మహానీయ సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ. జయంతి సందర్భంగా చీరాల ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఎస్ఎంసి. చైర్మన్ దగ్గుబాటి రాంబాబు ఆధ్వర్యంలో అత్యంత గౌరవప్రదంగా నిర్వహించడం జరిగింది.మొదటగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దగ్గుబాటి రాంబాబు అంబేద్కర్ జీవిత విశేషాలు, ఆయన సమాజానికి అందించిన సేవలు, ముఖ్యంగా అణగారిన వర్గాల సాధికారత కోసం చేసిన పోరాటం గురించి ప్రస్తావించారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యలో, సామాజిక సేవలో ముందుకు సాగాలని సూచించారు.అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించి, రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానీయుడిగా ఆయనను కొనియాడారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ వేడుకలలో ఎస్ఎంసి. మెంబర్ హేమచంద్ర శ్రీనివాస్, పాఠశాల కంప్యూటర్ టీచర్ మహేష్ ,స్టడీ టీచర్ భవాని, వాచ్ మెన్ శ్రీనివాసరావు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి(జి.యం.కె)–** భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంను నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ మతం మారితే కులానికి ఉన్న హక్కులు ఎలా మారతాయి అని ప్రశ్నించారు.దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనాదిగా అణగారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాల గురించి మాట్లాడని ఏ ఒక్కరికీ రిజర్వేషన్స్ గురించి గాని,మతం మారితే దళిత క్రైస్తవులకు ఉన్న హక్కులు అన్నీ పోతాయి అని గాని మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఈ దేశంలో అనాదిగా వివక్ష వేళ్ళూరుకు పోయిందని దాన్ని రూపుమాపాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాలకి రాజ్యాంగం ద్వారా ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధిస్తే ఆర్ఎస్ఎస్ పునాదుల మీద కట్టబడిన మనువాద పార్టీ అయిన బిజెపి దానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని అడ్డగోలుగా మారుస్తూ ముస్లింలను, క్రైస్తవులను రెండవ శ్రేణి పౌరులుగా చేసి ఈ దేశాన్ని మనువాదం వైపు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు.పవిత్రమైన హిందుత్వం ముసుగులో మతోన్మాదులు ఎక్కడపడితే అక్కడ కులమతాల అల్లర్లు సృష్టిస్తూ ఈ దేశాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని వ్యాఖ్యానించారు. మతం మారటమనేది మా ముత్తాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మాకు ఇచ్చిన హక్కు అని అన్నారు.ఈ దేశం మాది,మేము ఎవరికీ బానిసలం కాదు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మీద న్యాయ పోరాటం ద్వారా మా హక్కులు మేము సాధించుకుని అంబేద్కర్ వారసులుగా ఆయన పేరు తరతరాలు నిలబడేలా ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళతాం అని అన్నారు.ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట ఇన్చార్జి మద్దూరి రాధాకృష్ణ, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్ఎమ్ భాష,ఎపిసిసి డెలిగేట్ కృష్ణరావ్,ఎస్సి సెల్ అధ్యక్షులు కంచర్ల ఇమ్మానుయేల్, మొలత్రాటి ప్రవీణ్, జాన్ కాల్విన్, ప్రత్తిపాటి ప్రసాద్, కోడెల శివ కోటేశ్వరరావు మరియు దళిత క్రైస్తవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారంచేడు విజయనగర కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కారంచేడు, ఏప్రిల్ 14 (క్రైమ్ కౌంటర్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కారంచేడు పోరాట గ్రామంలోని విజయనగర కాలనీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌దేనని తెలిపారు. యువత అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి విద్య, సామాజిక న్యాయం, హక్కుల సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ఎంపీపీ దుడ్డు భాస్కరరావు, దళిత నాయకుడు తేళ్ల వెంకటస్వామి, ఎ ఐ బి ఎస్ పి నాయకులు సిర్రా భగత్ సింగ్, గొర్రెపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా చీరాలలో ఘన నివాళులు



**చీరాల ఏప్రిల్ 14 (క్రైమ్ కౌంటర్):** భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన చీరాల తహసీల్దార్ మరియు అధ్యక్షులు గోపి కృష్ణ, చైర్మన్ బూదరాజు శశి కిరణ్ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సూరంపల్లి తేజస్వి, ఎంసీ సభ్యులు తడవర్తి చంద్ర శేఖర్, త్రోవగుంట అబ్దుల్, పసుపుల వందనం, దమ్ము విజయ భాస్కర్ పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్, కాటి రామారావు, నారాయణం వెంకటేష్, శివ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆలోచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

# ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత భీంరావు రామ్ జి అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత గడ్డపై పుట్టడం భారతదేశ ప్రజల అదృష్టంగా భావించవచ్చని ఎందుకంటే ఆయన మామూలు వ్యక్తి కాదు మహోన్నత భావాల శక్తి అని శాంసన్ పేర్కొన్నారు భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన సేవలు అమోఘం అన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారు ఏప్రిల్ 14, 1891 లో పుట్టిన డాక్టర్ అంబేద్కర్ దేశ మొదటి ప్రధాని నెహ్రూ క్యాబినెట్లో న్యాయశాఖ మంత్రిగా చేశారన్నారు ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్గా, లాయర్ గా రాజ్యాంగ నిర్మాతగా ఇలా ఎన్నో సేవలు ఆయన అందించారని పేర్కొన్నారు స్వాతంత్ర పోరాటంలో అపర మేధావిగా తనదైన మార్కు అంబేద్కర్ చూపించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివుడు,మేల్ స్టాఫ్ నర్స్ వీరయ్య, ఎల్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# మహనీయునికి వినమ్ర నివాళులు అర్పించిన చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య

**చీరాల, ఏప్రిల్ 14 (క్రైమ్ కౌంటర్):** భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా చీరాల పట్టణంలోని ముక్కోణపు పార్కు వద్ద ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినమ్ర నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. టిటిడి కళ్యాణ మండపం నుండి ర్యాలీగా బయలుదేరి ముక్కోణపు పార్కు వరకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాలకు స్వరంగా నిలిచి ప్రతి పౌరుడికి సమాన హక్కులు అందించిన మహానుభావుడని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన నమ్మకం అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో చీరాల నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా మానవత్వాన్ని ప్రధానంగా తీసుకుని నియోజకవర్గ అభివృద్ధికి కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## స్వేచ్ఛ సమానత్వం అంటరానితనం నిర్మూలనకై పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**బెల్లంకొండ (క్రైమ్ కౌంటర్) (నాయక్) ఏప్రిల్ 14** బెల్లంకొండ మండలం నందిరాజుపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త మహా మేధావి అంటరానితనాన్ని రూపుమాపి సమానత్వాన్ని స్వేచ్ఛని దేశానికి చాటి చెప్పిన మహనీయుడు సంఘసంస్కర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేసుకున్నారు అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ముక్కు రాజు సురేష్ ,రత్న బాబు, పిచ్చి బాబు పవన్ కుమార్ ,ప్రభుదాసు, సామ్యూల్, మరియ బాబు అంబేద్కర్ యూత్ కుర్రాళ్ళు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాల నివారణపై చైతన్య పరచండి



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్థానిక రేవతి సెంటర్ లోని అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించి, మంగళవారం నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయాలలో ప్రజల ప్రాణాలను రక్షించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

# అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి సౌమిత్ :





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, సుప్రీంకోర్టు అధికారాలు, హైకోర్టు అధికారాలు, మంత్రిత్వ శాఖ అధికారాలు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం ఇలా ఎన్నో హక్కులను రాజ్యాంగంలో మనకు కల్పించిన గొప్ప మేధావి ఒక మహాశక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బడుగు వర్గాల ఆశాజ్యోతి మేదరమెట్ల సౌమిత్ చౌదరి మంగళవారం అన్నారు. 130 కోట్ల ప్రజల జీవించే భారతదేశ రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ దైవ శక్తి కలవడానికి చౌదరి కొనియాడారు. పెదకూరపాడు మండలం, పాటిబండ్ల గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో దళిత సోదరులు కూటమి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు.



**క్రైమ్ కౌంటర్: నరసరావుపేట ప్రతినిధి (జీ.యం.కె)–** బడుగు వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అభిమానులతో భారీ ర్యాలీగా వచ్చి స్థానిక గడియారం స్తంభం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అధికార వేడుకల కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు. కడు పేద కుటుంబంలో నుంచి వచ్చిన అంబేద్కర్ కష్టపడి చదివి న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారని ఆయన అందించిన రాజ్యాంగం వలన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వెనుకబడిన వర్గాల వారు ఎందరో గొప్ప గొప్ప ఉద్యోగాలు పొంది ప్రశాంతమైన జీవితం గడుపుతున్నారని ఆ మహానుభావుడి త్యాగనిరతిని గుర్తుంచుకుంటూ దేశం నలుమూలల ఆయన జయంతిని ఒక పండుగలా జరుపుకుంటున్నారని అన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అణగారిన వర్గాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు,అధికారులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

క్రైమ్ కౌంటర్ ప్రకాశం

బుధవారం 15 ఏప్రిల్ 2026

# మార్కాపురం పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా..** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి , ఆదేశాల మేరకు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతిని నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్ ఆవరణలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వృత్తి రీత్యా న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త మన భారత రాజ్యాంగ రూపకల్పనలో క్రియసీలిక పాత్ర పోషించిన వ్యక్తి.

ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి చదువుకొని ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి. మేధస్సుతోపాటు మానవత్వం ఉన్న గొప్ప వ్యక్తి. దళిత కుటుంబంలో పుట్టడం వల్ల చిన్నప్పటి నుంచి ఆయన వివక్షతను ఎదుర్కొన్నాడు. ఈ వివక్షత వలన అంబేద్కర్ పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించారు. అందుకే ఈ పట్టుదల వల్ల న్యూయార్క్ నగరంలో కొలంబియా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. లండన్ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టాను పొందారు. అణగారిన వర్గాలకు సమానత్వం కల్పించడానికి జీవితాంతం కృషి చేశారు. అంతేకాదు న్యాయవాదిగా బడుగు బలహీన వర్గాల కోసం పనిచేశారు. భారతదేశ ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక పాత్ర పోషించారు.భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా విధులను నిర్వహించారు. అంబేద్కర్ , విదేశాల నుంచి ఎకనామిక్స్ లో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడు. అంబేద్కర్ బహు భాషావేత్త తొమ్మిది భాషల్లో పరిజ్ఞానం ఉన్న వ్యక్తి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో పాటలు పుస్తకాలు రాయడం జరిగింది. అదేవిధంగా భారతదేశంలో ఎక్కువ విగ్రహాలు ఉన్న ఏకైక వ్యక్తిగా అమృత్కర్ ,కి ఈ ఘనత దక్కుతుంది. వారు చేసిన సేవలను గమనించి మరణాంతరం 1990లో భారత ప్రభుత్వం వారికి భారతరత్న అవార్డును ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి , మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, మార్కాపురం నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాసిం వలి, మార్కాపురం నియోజకవర్గ కేకేసి అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ అబ్బనీ, షేక్ అబ్దుల్ , జీవయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...





# పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్సై నియామకం




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా** పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా సైదుబాబు నియమితులయ్యారుజిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఈ మేరకు ఉ త్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.ప్రస్తుతం పెద్దారవీడులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సాంబశివరావును ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేసినట్లు తెలిసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సైదుబాబు గతంలో మార్కాపురం పట్టణంలో ఎస్ఐగా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా మంచి గుర్తింపు పొందారు. ఆయన నియామకంతో పెద్దారవీడు మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటారని స్థానికులు భావిస్తున్నారు....

## బాబా సాహెబ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం....ప్రతి ఒక్కరికి ప్రేరణ -

### కంభం స్పెషల్ ఆఫీసర్ బి.విజయలక్ష్మి..








**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు మంగళవారం కంభం గ్రామపంచాయతీ కార్యాలయంలో కంభం స్పెషల్ ఆఫీసర్ బి. విజయలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని గ్రామ సభ ద్వారా జరుపుకోవడం ద్వారా గ్రామంలో సామాజిక సమైక్యతను పెంపొదించడమే కాకుండా అంబేద్కర్ యొక్క ఆలోచనలను ప్రజలకు తెలియజేసి ఆయన యొక్క సేవలను గుర్తించుకోవాలన్నారు,అంబేద్కర్ చూపించిన సమానత్వ బాటలో అందరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎ. ఆంజనేయులు, కంభం-2,కంభం-3, కంభం-4 పిడిఓలు షేక్ ఖాదర్ వలి, రవి, నరసింహ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం !మాజీదివి శివరామ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ కందుకూరు :** ప్రపంచ మేధావి , ఆర్థికవేత్త , అంటరానితనం నిర్మూలన , సామాజిక న్యాయం , సమానత్వం కోసం అలుపెరగని పోరాటాలు చేసిన పోరాటయోధులు , భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాశీ కు పూలమాలనువేసి మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం మంగళవారం నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని బడుగు , బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలతో స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీలోని పేద , బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ శాఖ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ సంస్థలు స్థాపించి వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కష్టపడి పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయన వెంట లింగసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వేముల గోపాలరావు , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , అనంతసాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బైరపనేని కోటయ్య , తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శిక్షణ తరగతుల మాజీ కో-ఆర్డినేటర్ కాకర్ల మల్లికార్జున రావు , కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర , కందుకూరు మండలం తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కలవకూరి మణికుమార్ తదితరులు ఉన్నారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....** ఈరోజు మార్కాపురం ప్రెస్ క్లబ్ లో ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 136వ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ , తో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ కి పూలమాలలు వేసి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసే కార్యక్రమంలో....

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** మండల ప్రజా పరిషత్ కార్యాలయము డా.బి.ఆర్.అంబేథ్కర్ జయంతి సందర్భముగా కార్యక్రమము మంగవారం జరిగింది.ఈ కార్యక్రమము లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.రత్న జ్యోతి , కార్యాలయ సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఇతర గ్రామస్తులు పాల్గొని కార్యక్రమమును విజయవంతము చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలలో డా.బి.ఆర్.అంబేథ్కర్ జయంతి సందర్భముగా కార్యక్రమమును ఏర్పాటు చేసి ,గ్రామసభలను నిర్వహిశీచారు--

# నారీ శక్తి వందన్'కు మద్దతివ్వండి.. పార్టీల అధ్యక్షులు, ఎంపీలకు సీఎం చంద్రబాబు లేఖ



**అమరావతి, ఏప్రిల్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళా రిజర్వేషన్ 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మద్దతు కోరుతూ రాజకీయ పార్టీల అధ్యక్షులకు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు పలకాలని లేఖలో కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు తదితర నాయకులకు ముఖ్యమంత్రి లేఖలు పంపారు.మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈ నెల 16వ తేదీ భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళా సాధికారతతో పాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని నమ్ముతున్నట్లు వ్యాఖ్యానించారు. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# అర్హులుసద్వినియోగం చేసుకోవాలి !ఎమ్మెల్యే పిలుపు


క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,నిరుపేద ఎస్సీ ఎస్టీ ఇళ్లల్లో సౌర వెలుగులు తీసుకొచ్చే ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని మండలంలోని కోవూరు ఎస్సీ కాలనీలో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. పథకం కింద గ్రామంలో 30 ఇళ్లను ఎంపిక చేయగా, 7 ఇళ్లలో ఆయన స్విచ్ ఆన్ చేసి పథకానికి శ్రీకారం చుట్టారు.ముందుగా గ్రామానికి విచ్చేసిన ఆయనకు అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, ముందుగా ఎస్సీ కాలనీలో ఆయన విగ్రహానికి ఆయన పూలమాలలను వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూసూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఇంటికి 1.20 లక్షలు ఖర్చు చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరిస్తున్నాయని తెలిపారు. ఇందులో లబ్ధిదారుడు ఒక్క పైసా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. పాతికేళ్ల వరకు ప్రభుత్వమే వాటి నిర్వహణ బాధ్యత చూస్తుందన్నారు. ఒక్కొక్క ఇంట్లో 2 కిలోవాట్ల కెపాసిటీతో సోలార్ ప్యానల్స్, బ్యాటరీలు ఏర్పాటు చేస్తారని, ఏడాదిలోపు సోలార్ సిస్టం అందుబాటులోకి వస్తుందన్నారు. సొంత భవనం ఉండి, నెలకు 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడేవారు ఈ పథకానికి అర్హులని చెప్పారు.కందుకూరు నియోజకవర్గంలో మొత్తం 18,830 మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసి, 225 కోట్ల రూపాయలతో పథకాన్ని అమలు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. మొదటి విడతగా 2,619 ఇళ్లకు సౌర వెలుగులు వస్తాయన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో 513, రూరల్ పరిధిలో 697, వలేటివారిపాలెం మండలంలో 517, లింగసముద్రం మండలంలో 237, గుడ్లూరు మండలంలో 297, ఉలవపాడు మండలంలో 414 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం అభివృద్ధి పైనే కాకుండా, సంక్షేమ కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి పెట్టిందని తెలిపారు. సూర్య ఘర్ పథకాన్ని ఎస్సీ ఎస్టీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు, నాయకులు ఈ పథకంపై ప్రజలకు



అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లిన సందర్భంలో వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలు గురించి తెలుసుకున్నారు. కొంతమంది నుంచి అర్జీలు స్వీకరించి, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కందుకూరు మండలానికి రామతీర్థం నీటిని అందించేందుకు 30 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ వీరయ్య, ఏడీఈలు రాఘవేంద్రరావు, విజయ్ బాబు, యుగంధర్, ఏఈలు శ్రీనివాసులు, నరసింహం, మధుబాబు, ఫిరోజ్, మండల టిడిపి అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చుంచు హరిబాబు, మండల మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, నాదెళ్ల మాధవరావు, మహేంద్ర, తోపూరి రామారావు, రవి, పల్నాటి హనుమంతరావు, నల్లపు మధు, శివయ్య, అక్కయ్య, మాధవ, నాగినేని శివరాం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, చల్లా నాగేశ్వరరావు, గోచిపాతల మోషే, గంగవరపు బ్రహ్మయ్య, రామచంద్రారెడ్డి, చిరంజీవి రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బంగారమ్మ తల్లికు ప్రత్యేక పూజలు

క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,పట్టణంలోని తూర్పు కమ్మపాలెం, కుమ్మరిపాలెం వాస్తవ్యుల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2000. మంది భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణలో భాగంగా అన్న సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు అమ్మవారి భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



# డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135 జయంతి వేడుకలు




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,మాజీ శాసనసభ్యులు , నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా వైయస్సార్సీపీ కార్యాలయంలో వైయస్ఆర్ సీపీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలనువైఎస్ఆర్ సీపీ నాయకులు ఆయనకు ఘన నివాళు లర్పించారు. భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యచరణ మహోన్నతమైనదని కొనియాడారు.కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలందరూ ఒక్కటేననే భావంతో భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల మధ్య కుల, మత విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మహోన్నత మానవతావాది అంబేద్కర్ స్ఫూర్తితో విభేదాలు లేకుండా ప్రజలందరూ అంబేద్కర్ స్ఫూర్తిని స్వీకరించి ఐక్యంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్,జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం,రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం సెక్రెటరీ కాకర్ల రాజగోపాల్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, పల్నాటి చెన్నయ్య, నియోజకవర్గ వికలాంగుల విభాగ అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు,చక్కా సింగయ్య,జిల్లా సెక్రెటరీ చీమల రాజా,కరేటి సుబ్బారావు,షేక్ సుల్తాన్, జిల్లా బీసీ సెల్ నెంబర్ చింతలపూడి సురేష్, నియోజకవర్గ డాక్టర్స్ విభాగ అధ్యక్షులు చింతలపూడి సుధాకర్,జంగిలి సుబ్బారావు,షేక్ రహీం, పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, కొచ్చర్ల మాల్యాద్రి, పేయ్యాల వెంకట రమణయ్య, శ్రీరామ కుమారస్వామి,షేక్ మస్తాన్ వలి,గడ్డం శివరామయ్య,జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి,నియోజకవర్గ అంగన్వాడి విభాగం అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి, లక్ష్మి, ఆదామ్ బీబీ, బుచ్చిరెడ్డి మణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డా"బి.ఆర్.అంబేద్కర్ భారత జాతి ముద్దుబిడ్డ..

## మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు



క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా.... ప్రపంచంలో భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను అత్యుత్తమంగా తీర్చిదిద్దుటలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తన శక్తి యుక్తులన్నింటినీ ధారపోసి భారత జాతికి ఎనలేని సేవలు అందించారని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్కాపురం కోర్టు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమానికి ఆయన రాజ్యాంగ రచనకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు బూర్జువా,పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సామాన్యుల హక్కుల కోసం కృషి చేశారని గుర్తు చేశారు.సామాన్యుల కోసం ఆయన తపించడం వెనుక అన్ని వర్గాల శ్రేయస్సును ఆయన దృష్టిలో ఉంచుకున్నారనే వాస్తవాన్ని నేటి తరం గుర్తించాలన్నారు.....

# అంబేద్కర్ జయంతి రోజున ఎమ్మెల్యే ఘననివాళి

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలను వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత ప్రజా సంఘాల నేతలతో కలిసివెళ్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలనువేసి ఘనంగా నివాళులర్పించి, అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నిర్వాహకులు రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. మాట్లాడుతూదేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాల్సిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. స్వలాభం చూసుకోకుండా, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాంతం కష్టపడ్డారని అన్నారు. చిన్నప్పుడు పాఠశాలలో అంటరానితనానికి గురైన తరువాత పట్టుదలతో... అందరికీ సమాన హక్కులు కల్పించాలన్న లక్ష్యంతో భారత రాజ్యాంగానికి రూపకర్తగా మారారని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ఏర్పాటైన నిలువెత్తు విగ్రహాలుఅంబేద్కర్ గొప్పతనానికి సాక్షాలుగా నిలుస్తున్నాయని అన్నారు.

అంబేద్కర్ ఆశయాలు కొనసాగించేలా, ఆయన చూపిన బాటలోనే తన ప్రయాణం సాగుతుందని స్పష్టం చేశారు. పట్టణంలో త్వరలో అంబేద్కర్ భవన్ నిర్మించి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన సంగతిని గుర్తు చేశారు. దళిత బహుజనులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు,



రూరల్ అధ్యక్షుడు బూస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ నేతలు రాయపాటి శ్రీను, గోచిపాతల మోషే, మట్టిగుంట శ్రీను, మెండా లెనిన్, చనుమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, బద్దిపూడి శిఖామణి, మణికే మాల్యాద్రి, సుదర్శి శ్యామ్, కోటపూరి శ్రీను, యల్లంటి మాల్యాద్రి, పులి నాగరాజు, చింతల సింగయ్య, జడ రవీంద్ర, బెంజిమన్, లింగాబత్తిన మాల్యాద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, టిడిపి నేతలు నార్నె రోశయ్య, ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, అల్లం వెంకటేశ్వర్లు, కూనం నరేంద్ర, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, కంసాని మయూరి, అశ్విని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి!

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శ్రీ గౌతమ్ స్కూల్ హెడ్మాస్టర్ పి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు . విద్యార్థులు తో కలిసి అగ్నిమాపక కేంద్రమునకు తరలివచ్చారు.ఈ కార్యక్రమం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా మొట్టమొదటగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలను వేసినివాళులర్పించారు.అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మొదటి రోజున అగ్నిమాపక శాఖ కరపత్రాలను పి. మాలకొండయ్య ఆవిష్కరించారు .తదుపరి వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా సరే అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖ వారికి సమాచారంను తెలియజేయాలన్నారు. తదుపరి అగ్నిమాపక కేంద్రాధికారీ ఎం. చంద్రమౌళి మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ యొక్క వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మరియు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు ఫైర్ ఫైటింగ్ ఎక్విప్మెంట్ స్టాల్ ఏర్పాటు చేసి వాటి గురించి వివరించారు.





# కర్నూలు మెడికల్ కాలేజీలో ఆధునిక వీఆర్డీఎల్ ల్యాబ్ ప్రారంభం



రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ గుప్తా మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీలో రూ. 66 లక్షల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వి. ఆర్. డి. ఎల్ ల్యాబ్ భవనాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రి ఇప్పటికే మంచి సేవలందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, దాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

క్రైం కౌంటర్ విజయవాడ

# ఏపీ డబల్యూ జే ఎఫ్-ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..

**అంబేద్కర్ జయంతి వేడుకల్లోభాగంగా పలు సేవా కార్యక్రమాలు..**

**బాటసారులకు పులిహోర,మజ్జిగ మరియు పండ్ల పంపిణీ చేసిన మీడియా సోదరులు..**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం, ఆర్ ఐ కృష్ణ, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు**







**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 14(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రజా ప్రెస్ క్లబ్ మరియు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, ఇబ్రహీంపట్నం సీఐ ఏ. సుబ్రహ్మణ్యం, ఆర్ఐ కృష్ణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. రాజ్యాంగం వల్లే దేశంలో సమానత్వం సాధ్యమైందని తెలిపారు. ఆర్ఐ కృష్ణ మాట్లాడుతూ నిమ్న వర్గాల ప్రజలు రాజ్యాంగం ద్వారా ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు పొందుతున్నారని వివరించారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు రాజ్యాంగానికి అనుగుణంగా పేదలకు హక్కులు కల్పించాలని కోరారు.అనంతరం జయంతి సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా బాటసారులకు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, ఫెర్రీ ప్రాంతంలో నివసిస్తున్న సంచార జాతులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఏ. బాబు, అధ్యక్షుడు అడపా శివ, ప్రధాన కార్యదర్శి రవీంద్ర, కోశాధికారి ఎం. రాఘవులు, ఉపాధ్యక్షుడు టంగుటూరు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దర్శనపు దిలీప్, సభ్యులు బడిపాటి వంశీ శ్రీ రామ్, పల్లె నరేష్, వేముల నాగరాజు, ఎం. రమేష్, సుశీల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. మరియు ఏపీడబ్ల్యూజేఎఫ్ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు షేక్.సల్మాన్, సభ్యులు సిహెచ్ కిషోర్, పేటేటి రమేష్, వెంకట్, కామరాజు, ఎం.ఎస్.పీ రాష్ట్ర నాయకులు కోట దానియేలు, జిల్లా నాయకుడు ఎం. విజయ్, 14వ డివిజన్ కౌన్సిలర్ నల్లమోతు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు..

**ఈలప్రోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.**



**ఎన్టీఆర్ జిల్లా,ఏప్రిల్ 14(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అంబేద్కర్ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేశారని పేర్కొన్నారు.“కుల పునాదులపై ఏదీ నిర్మించలేమని, పౌరుని నైతికాభివృద్ధే దేశాభివృద్ధికి మూలం” అని అంబేద్కర్ చెప్పిన సిద్ధాంతాలు నేటికీ ప్రాసంగికమని ఆయన అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదిగి, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదర్ల రవి, మర్రి ప్రవీణ్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియూ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..

**సమానత్వ దినోత్సవం గా అంబేద్కర్ జయంతి..**

**-కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు**

**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 14(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్:** కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన జయంతి ని అందరూ సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. ఆయన సూచించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం మేనేజర్ వెంకటరత్నం, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఎస్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## ముదినేపల్లిలో బి.జే.పీ.పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేత్కర్ జయంతి




**ఏలూరు జిల్లా కైకలూరు నియోజక వర్గం:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:** ముదినేపల్లిలో బి.జే.పీ.పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేత్కర్ జయంతి భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముదినేపల్లి బి.జే.పీ.నాయకులు కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ముదినేపల్లి బస్సు స్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలుతొ సత్కరించి,ఘన నివాళులు అర్పించారు. ముదినేపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వీరభద్రరావు కూడా పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముదినేపల్లిలో నిర్మించబోతున్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమంలో కోటప్రోలుకృష్ణ,బి.జే.పి పార్టీ నాయకులుతొ కలసి పాల్గొన్నారు.బి.జే.పీ.పార్టీ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల భారతీయ జనతా పార్టీకి ఉన్న గౌరవానికి ప్రతీకగా ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, మొవ్వ ఫణీంద్ర, కొల్లిపర నాగరాజు, గాజుల సిద్ధార్థ్, అంబేద్కర్ యువ సేన,నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొండపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా మొహమ్మద్ మెహబూబ్..

**పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మెహబూబ్..**

**యువత లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తా..**



**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 14(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా మొహమ్మద్ మెహబూబ్ నియామకం అయ్యారు.కొండపల్లి తెలుగుదేశం సీనియర్ నాయకులు సయ్యద్ మసూం షా ఖాదరి జాగీర్దార్ మనవడే మొహమ్మద్ మహెబూబ్. అనాది నుండి మహబూబ్ కుటుంబం తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. మెహబూబ్ విద్యావంతుడిగా, యువకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా మెహబూబ్ మాట్లాడుతూ తమ కుటుంబం దశాబ్దాల నుండి తెలుగుదేశం పార్టీ కోసం సేవలందిస్తుందని తాను కూడా భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నానని తెలిపారు. తనకు ఈ పదవి లభించటానికి కారణమైన స్థానిక నాయకులకు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొండపల్లిలో యువతలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## క్వాంటం ఫెసిలిటీ సెంటర్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**ఏప్రిల్ 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతిలో ఎస్ఆర్ఎం వర్సిటీలో దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఆయన జాతికి అంకితం చేశారు. దీంతో క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారంతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.

క్రై కౌంటర్
సినిమా



# ఆరోగ్యానికి ఆరోగ్యం.. ఎండాకాలంలో తినాల్సిన పండ్లు ఇవే..



తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి.. ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండటంతో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. వేసవి కాలంలో పెరిగే ఎండ, వేడిమి మన శరీరాన్ని చాలా ఇబ్బంది పెడుతుంది. ఈ సమయంలో శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం ఒక సవాలుగా మారుతుంది. అయితే, ప్రకృతి మనకు ఈ వేసవిని తట్టుకోవడానికి ఎంతో అమూల్యమైన సంపదను పండ్ల రూపంలో అందించింది. వాటి విలువలు తెలుసుకుని సద్వినియోగం చేసుకుంటే, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. మన రోజువారీ ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం ద్వారా పెద్ద పెద్ద వ్యాధులను కూడా దూరంగా ఉంచుకోవచ్చు. అలాంటి అద్భుతమైన ఆహారాల్లో నారింజ పండు, పచ్చి మామిడి చాలా ముఖ్యమైనవి.

నారింజ పండు చిన్నదే అయినా, దాని లోపల ఉన్న పోషకాలు అమూల్యం. ఇందులో విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఒక నారింజ పండు తినడం ద్వారా మన శరీరానికి అవసరమైన విటమిన్ సి లో దాదాపు 70% వరకు లభిస్తుంది. విటమిన్ సి అనేది కేవలం ఒక విటమిన్ మాత్రమే కాదు.. అది మన శరీరానికి ఒక రక్షణ కవచం లాంటిది. ఇది రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతుంది. జలుబు, జ్వరాలు వంటి సమస్యల నుండి మనల్ని కాపాడుతుంది. అంతేకాకుండా, శరీరంలో ఐరన్ శోషణకు సహాయపడుతుంది.. దీంతో రక్తహీనత సమస్య తగ్గుతుంది.

గుండె ఆరోగ్యానికి కూడా నారింజ చాలా మంచిది. ఇందులో ఉన్న పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. సోడియం ప్రభావాన్ని తగ్గించి హృదయాన్ని సురక్షితంగా ఉంచుతుంది. నారింజలో ఉన్న ఫైబర్ మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు నిండిన భావన కలిగించి అతిగా తినకుండా కాపాడుతుంది. తద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఒక నారింజలో 170 కంటే ఎక్కువ ఫైటోకెమికల్స్, 60 ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించి, క్యాన్సర్, మధుమేహం,



గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అయితే, ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి.. నారింజ జ్యూస్ కంటే పండును నేరుగా తినడం చాలా మంచిది. జ్యూస్ తీసేటప్పుడు ఫైబర్ పోతుంది. అది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే అవకాశం ఉంటుంది. గర్భిణీ స్త్రీలకు నారింజలో ఉన్న ఫోలిక్ యాసిడ్ చాలా అవసరం. అలాగే, వ్యాయామం చేసేవారికి ఇది శక్తిని అందిస్తుంది. మొత్తానికి, నారింజ పండు ప్రతి వయసు వారికి ఒక సహజ ఔషధం.పచ్చి మామిడి: వేసవి ఉపశమనం

పచ్చి మామిడి పేరు వినగానే రుచి గుర్తుకు వస్తుంది. కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు ఇంకా ఎక్కువ. వేసవిలో మన శరీరం నీటిని ఎక్కువగా కోల్పోతుంది. అప్పుడు పచ్చి మామిడి తినడం వల్ల డీహైడ్రేషన్ తగ్గుతుంది. శరీరం చల్లగా ఉంటుంది, వడదెబ్బ నుంచి రక్షణ లభిస్తుంది. ఇందులో ఉన్న ఎలక్ట్రోలైట్స్ మన శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతాయి.

జీర్ణక్రియకు కూడా పచ్చి మామిడి చాలా మంచిది. ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల మలబద్ధకం, అజీర్ణం - గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. పచ్చి మామిడిలో విటమిన్ సి కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, వేసవిలో వచ్చే వ్యాధులను దూరం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి పచ్చి మామిడి ఒక మంచి ఎంపిక. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. మెటబాలిజాన్ని పెంచుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది, నోటి దుర్వాసన.. చిగుళ్ళ సమస్యలను తగ్గిస్తుంది. అయితే, ఈ ఒక్క జాగ్రత్త మనకు అవసరం.. పచ్చి మామిడి ఎక్కువగా తింటే కడుపునొప్పి, గొంతు ఇబ్బందులు రావచ్చు. అందుకే పరిమితంగా తినాలి. కొద్దిగా ఉప్పు లేదా నెయ్యితో తింటే ఇంకా మంచిది.

మొత్తానికి, నారింజ - పచ్చి మామిడి, ఇవి రెండూ మన ఆరోగ్యానికి సహజ వరాలు. రోజు మన ఆహారంలో పండ్లను చేర్చుకుంటే మన జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.



# 17 ఏళ్ల వయసు నుంచే అయ్యప్ప దీక్ష..

రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతోన్న పెద్ది సినిమా ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు, సాయి కుమార్, దివ్యేందు త్రిపాఠి, సత్య తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ ఆర్ రెహమాన్ ఈ మూవీకి స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉంటోన్న రామ్ చరణ్ లేటెస్ట్ గా ఒక అరుదైన గౌరవం అందుకున్నాడు. ప్రఖ్యాత మ్యాగజైన్ 'ఎస్క్వైర్ ఇండియా' కవర్ పేజీపై చాలా స్టైలిష్‌గా కనిపించాడు మెగా పవర్ స్టార్. గతంలో ఇదే మ్యాగజైన్ లో జూనియర్ ఎన్టీఆర్ మెరిశారు. ఆ తర్వాత ఆ గౌరవాన్ని అందుకున్న నటుడిగా రామ్ చరణ్ రికార్డ్ క్రియేట్ చేశారు. ఇదే క్రమంలోనే వారికి ఒక ఇంటర్వ్యూ కూడా ఇచ్చాడు చరణ్ . అందులో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.'నాన్న సూచనతో 17 ఏళ్ల వయసులోనే అయ్యప్ప దీక్షను ప్రారంభించాను. ఈ దీక్ష నా జీవితంలో క్రమశిక్షణను పెంచింది. నా ఆలోచనలను నియంత్రించడానికి ఉపయోగపడింది. అనవసరపు విషయాలకు దూరంగా ఉండి మానసిక ప్రశాంతతను పొందడానికి సహాయపడింది. నాన్న గారి నుంచి వారసత్వంతో పాటు కష్టపడి పనిచేసే తత్వాన్ని కూడా నేను పుణికిపుచ్చుకున్నాను. అందరూ 50 గంటలు కష్టపడితే, నువ్వు 100 గంటలు కష్టపడు' అన్నదే నాన్న నాకు నేర్పిన సూత్రం. ప్రస్తుతం నేను ఒక నటుడిగానే కాకుండా బాధ్యతలు నిర్వర్తించే తండ్రిగా ఉండటమే నా మొదటి ప్రాధాన్యం"ఇంట్లో పిల్లలు (క్లింకార, శివరామ్, అన్వీర) చేసే అల్లరిని చూసి వాళ్లను మరింత ఎంకరేజ్ చేస్తాను. వారి విషయంలో నేను కాస్త రఫ్‌గానే ఆలోచిస్తాను. పిల్లలను దూకనిస్తాను.. వారు పడిపోయినప్పటికీ మళ్లీ నిలబడేలా చూస్తాను. మట్టిలో ఆటలాడినా.. ఎత్తుపల్లాలు ఎక్కినా నేను అసలు భయపడను. వాళ్లు చిన్నతనం నుంచే ధైర్యంతో పాటు సాహసం నింపుకొని పెరగాలని ఆశిస్తాను. కానీ, వాళ్ల అమ్మ చాలా సున్నితంగా చూసుకుంటుంది. పిల్లల విషయంలో ఎక్కువ కంగారుపడుతుంది. అయితే, వాళ్ల అమ్మ ఎప్పుడైనా తిట్టినప్పుడు క్లీంకార నా దగ్గరకు వచ్చేస్తుంది' అని చెప్పుకొచ్చారు రామ్ చరణ్. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.



# డీహైడ్రేషన్ నుంచి కాపాడటంలో దీని తర్వాతే ఏదైనా

పుచ్చకాయ కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా, శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందిస్తుంది. ఎండలో తిరిగేటప్పుడు వచ్చే అలసట, తలనొప్పి వంటి సమస్యలను నివారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో పుచ్చకాయను ఎందుకు తప్పనిసరిగా తీసుకోవాలో, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, ఇతర నీటి శాతం అధికంగా ఉండే ఆహార పదార్థాల గురించి వివరంగా తెలుసుకుందాం.ఎందుకు ప్రత్యేకం?

పుచ్చకాయలో ఉండే అత్యధిక నీటి శాతం మరియు ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడతాయి. ఎండ వేడి వల్ల కలిగే అలసట, మైకము వంటి లక్షణాలను ఇది తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి మరియు లైకోపిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఎండ వల్ల దెబ్బతినే చర్మాన్ని రక్షించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తాయి. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారు కూడా దీనిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. ఇది కడుపుని నిండుగా ఉంచుతూనే శరీరాన్ని తేలికగా ఉంచుతుంది.

పుచ్చకాయను ఉదయం పూట స్నాక్‌లా తీసుకోవడం లేదా పండ్ల ముక్కలతో కలిపి సలాడ్‌లా తీసుకోవడం మంచిది. ఎటువంటి చక్కెర కలపకుండా తాజాగా జ్యూస్ చేసుకుని తాగవచ్చు. దీనికి కొద్దిగా పుదీనా ఆకులు కలిపితే రుచితో పాటు చలువ కూడా చేస్తుంది. వేసవిలో వచ్చే ఇతర పండ్లైన కర్బూజ లలో కూడా నీటి శాతం ఎక్కువే ఉన్నప్పటికీ, పుచ్చకాయ వీటన్నింటికంటే ముందంజలో ఉంది.దోసకాయ -- అసలైన హీరో



అయితే, చాలామంది పండ్ల జాబితాలో దోసకాయను మర్చిపోతుంటారు. నిజానికి దోసకాయలో 95 నుండి 96 శాతం వరకు నీరు ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం వంటి ఖనిజాలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు డీహైడ్రేషన్ బారిన పడకుండా శరీరాన్ని అద్భుతంగా కాపాడతాయి. కాబట్టి పుచ్చకాయతో పాటు దోసకాయను కూడా మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల వేసవి తాపాన్ని సులభంగా అధిగమించవచ్చు.

# 15 ఏళ్లకే టీమిండియాలోకి సూర్యవంశీ..




భారత క్రికెట్‌లో సరికొత్త శకం మొదలుకాబోతోంది. కేవలం 15 ఏళ్ల వయసులోనే తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ, త్వరలో టీమిండియా నీలి రంగు జెర్సీని ధరించడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. జూన్‌లో జరగబోయే ఐర్లాండ్ పర్యటన కోసం బీసీసీఐ సెలక్టర్లు పరిశీలిస్తున్న ఆటగాళ్ల జాబితాలో వైభవ్ పేరు ప్రధానంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అతడు బరిలోకి దిగితే, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న దశాబ్దాల నాటి రికార్డు కనుమరుగు కానుంది.

అరంగేట్రం ఖాయమైనట్టే

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన తాజా మ్యాచ్‌లో వైభవ్ సున్నాకే అవుట్ అయినప్పటికీ, అతని టాలెంట్ పై సెలక్టర్లకు పూర్తి నమ్మకం ఉంది. జూన్ నెలలో ఐర్లాండ్‌తో జరిగే టీ20 సిరీస్ కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని కమిటీ ద్వితీయ శ్రేణి జట్టును పంపాలని భావిస్తోంది. ఇందులో వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇచ్చి, అతని సత్తాను అంతర్జాతీయ స్థాయిలో పరీక్షించాలని బీసీసీఐ యోచిస్తోంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం.. ఇప్పటికే కొంతమంది ఆటగాళ్లను షార్ట్‌లిస్ట్ చేయగా, అందులో వైభవ్ పేరు అగ్రస్థానంలో ఉంది.సచిన్ రికార్డు బద్దలు

ప్రస్తుతం భారత పురుషుల క్రికెట్ జట్టులో అత్యంత పిన్న వయసులో (16 ఏళ్ల 205 రోజులు) అరంగేట్రం చేసిన రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. వైభవ్ వయసు ఇప్పుడు 15 ఏళ్లు మాత్రమే. ఒకవేళ ఐర్లాండ్ సిరీస్‌లో అతడు బరిలోకి దిగితే సచిన్ రికార్డును మాత్రమే కాకుండా, మహిళా క్రికెటర్ షఫాలీ వర్మ (15 ఏళ్ల 7 నెలల 27 రోజులు) పేరిట ఉన్న ఓవరాల్ రికార్డును కూడా బద్దలు కొడతాడు. భారత క్రికెట్ చరిత్రలో 15 ఏళ్లకే జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన తొలి పురుష క్రికెటర్‌గా వైభవ్ చరిత్ర సృష్టించబోతున్నాడు.

ఎందుకు ఈ సెలక్షన్?

వైభవ్ కేవలం ఐపీఎల్‌లో మాత్రమే కాకుండా, అండర్-19 స్థాయిలో కూడా అద్భుతాలు సృష్టించాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా పిచ్‌లపై అండర్-19 జట్లపై ఫాస్టెస్ట్ సెంచరీలు బాది సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతూ అత్యంత వేగంగా పరుగులు సాధిస్తున్నాడు. ఓ వైపు ఆరెంజ్ క్యాప్ రేసులో ఉండటం, మరోవైపు అటాకింగ్ బ్యాటింగ్‌తో టీ20 ఫార్మాట్‌కు సరైన ఆటగాడని నిరూపించుకోవడంతో సెలక్టర్లు అతనికి పెద్ద బ్రేక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇర్ఫాన్ పఠాన్, అనిల్ కుంబ్లే వంటి దిగ్గజాలు కూడా వైభవ్‌కు మద్దతు తెలపడం విశేషం.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In